నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు PAGES : 12


ఉప ఎన్నిక హామీలన్నీ నెరవేర్చినం

మరోసారి గెలిపిస్తే.. ఇంకింత అభివృద్ధి చేస్తాం..

రాజగోపాల్ రెడ్డి పచ్చి రాజకీయ అవకాశవాది

డబ్బు మదంతో అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నడు

మునుగోడు ప్రజలకు ఆయన చేసిందేమీలేదు

చౌటుప్పల్‌లో డిగ్రీ కాలేజీ, మునుగోడులో 30పడకల ఆస్పత్రి, మున్సిపాలిటీ ఏర్పాటు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్

చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ రోడ్ షో

12 లో..



చౌటుప్పల్ రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, పక్కన ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

# మునుగోడులో మనమే గెలుస్తున్నం..

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు పక్కా..

నియోజకవర్గ దత్తత కొనసాగుతుంది

'మునుగోడులో బీఆర్ఎస్‌దే విజయం. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిసెంబర్ 3న గెలుస్తున్నరు. నేను తీసుకున్న నియోజకవర్గ దత్తత కొనసాగుతుంది. చేయాల్సింది ఇంకా ఉంది. అభివృద్ధికి ఏది కావాలన్నా చేస్తా' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోకు ఆయన హాజరై ప్రసంగించారు. ఉప ఎన్నికలో హామీ ఇచ్చిన విధంగా చండూరును రెవెన్యూ డివిజన్ చేశామని, చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశామని, మర్రిగూడలో ఆస్పత్రిని ప్రారంభించామని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ఎన్నిక తర్వాత పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి.. అభివృద్ధి చేశామని వివరించారు. ఏడాది కింద రాజగోపాల్ రెడ్డి ఎందుకు రాజీనామా చేశారో..? ఎందుకు బీజేపీలో చేరారో..? మళ్లీ ఎందుకు కాంగ్రెస్‌లో చేరారో..? అంతుచిక్కడం లేదన్నారు. రాజగోపాల్ రెడ్డి పచ్చి రాజకీయ అవకాశవాది అని, డబ్బు మదంతో, అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నాలుగేండ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి, మునుగోడు ప్రజలకు ఆయన చేసిందేమీలేదని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ టికెట్ తెచ్చుకుని డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ధరణి వద్దు, రైతు బంధు వద్దు అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. రోడ్ షోకు పెద్ద సంఖ్యలో హాజరైన బీఆర్ఎస్ శ్రేణులతో చౌటుప్పల్ గులాబీమయమైంది.

– యాదాద్రి భువనగిరి, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)/చౌటుప్పల్



చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్ షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం

## కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు



వలిగొండ మండలం పహిల్వాన్‌పూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డికి బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న మహిళలు

- ఆ పార్టీలో నాయకుల మధ్య నిత్యం కొట్లాటలే..
- బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి
- ఎన్నికలప్పుడే కనపడే నేతలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- వలిగొండ మండలంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రచారం

3 లో..

కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి పోసవద్దని, ఎన్నికలు కాకముందే ముఖ్యమంత్రి పీఠం కోసం కొట్లాడే నాయకులతో ఏమీ కాదని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ నిరంతర అభివృద్ధి, సుస్థిర పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. – వలిగొండ, నవంబర్ 22

## బీఆర్ఎస్ సర్కారులోనే రాష్ట్రం సుభిక్షం



గుండాల మండలం బ్రాహ్మణపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా డప్పు కొడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కటిక చీకట్లు

ఇచ్చిన మాట ప్రకారం గుండాలను యాదాద్రి జిల్లాలో కలిపాం

నియోజకవర్గంలో మొదటగా గుండాలకే కాళేశ్వరం జలాలు

మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2 లో..

ఇచ్చిన మాట ప్రకారం గుండాల మండలాన్ని జనగామ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోకి కలిపామని, నియోజకవర్గంలో మొదటిసారిగా గుండాలకే కాళేశ్వరం నీళ్లు వచ్చాయని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గుండాల మండలంలోని పలు గ్రామాల్లో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ మాటలు నమ్మితే మోసపోతామని, కర్ణాటక రాష్ట్ర ప్రజలు ఓట్లేస్తే రైతులకు కరెంట్ ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. – గుండాల, నవంబర్ 22